# గుడారాల్లో గూనిబతుకు

"గుడారంలో నిదురించే సోదరా! బడాయిలెందుకు పలుకుతావోయ్? బతుకిల్లా భగ్గుమంటుంటే అదీ, యిదీ సాధించాలంటూ ఆశలతో అఱ్ఱులు చాచుతావెందుకూ? కలగా ఫులగం కాయ గూరల పులుసు త్రాగుతూ కలిగినంతలో సుఖంగా, తృప్తిగా ఉండడానికే ప్రయత్నించు! ఇంటావిడపైనా, ఆవకాయపైనా బెంగపుడితే మేఘసందేశం పంపుకో! ఉదయానే హంద్రీనదిలో అఘమర్షణ స్నానమాచరించు! బిక్కమొహం పెట్టక కర్నూర్తి రాజధానిలో రెక్కలు విరుచుకు పని చెయ్యి! భావిభాగ్యోదయం నీభుజస్కంధాలపై ఆధారపడి వున్నదని గుర్తు వుంచుకో! జై ఆంధ్ర!!"

మిత్రుడు రాసిన ఉత్తరం చదువుకొని నీరసంగా కుర్చీలో కూలబడ్డాడు హరీంద్ర. మద్రాసు సెక్రటేరియట్‌లో తనతోపాటు పనిచేసిన స్నేహితుడు ఇప్పటికి రెండు ఉత్తరాలు వ్రాశాడు. కాని, తనేం చేశాడు? ఒక్కటికూడా వ్రాయలేదు - ఇక్కడకు చేరుకున్న నాటినుంచీ తన జీవితమొక యంత్రంలా తిరుగుతున్నది. అందులో కొట్టుమిట్టాడటం తప్ప తనకు బయటి ప్రపంచపు గొడవే పట్టదు.

జీవిత మెల్లకాలమూ పూలబాటలో పయనించదని ప్రభుత్వోద్యోగంలో పదేళ్లు అనుభవంకల్గిన హరీంద్రకు తెలియనిదికాదు. అయినా తన మాతృదేశాభ్యున్నతికై పాటు పడుతున్నాననే ఆత్మసంతృప్తి అతనిలో కానరావడం లేదు. ఎందుకనో...

కొద్దిసేపట్లోనే ఇతర మిత్రులు మరికొందరు రావాలి, కార్యక్రమం ప్రారంభం కావాలి, లేకపోతే తమకీరాత్రి గడవదు -

"రండి! రండి!! గానాబజానా లేకపోతే గుడారం చిన్నబోతున్నదిరా భాయీలూ!"

"అయితే ప్రస్తుతం మనం ఏకపాత్రాభినయం ప్రారంభించబోతున్నాం. చిల్లర మల్లర వేషాలన్నీ సిద్ధంకావాలి. అవసరాన్ని బట్టి అప్పర్, లోయర్ తరగతులవారుభయులూ చేర్చుకోబడతారు. తదనంతర కథాక్రమం చిత్తగించవలెను!"

"శివోహం. శివోహం"

"ఏమి స్వామీ! ఏమని శెలవు?"

"ఏమున్నదిరా శిష్యా, మూఢులు కొందరు యదార్థం గ్రహించక అంతా తమ ప్రయోజనమనుకొని విర్రవీగుతూవుంటారు. కాని అదంతా నిర్హేతుకమని జ్ఞానదృష్టితో గమనించినవారికి అర్థమౌతుంది. అందుకనే యోగిపుంగవులిలా ప్రవచించారు:—

"ఏనాడు ఏతీరో
యెవరు చెప్పాగలరు
అనుభవించుట సిద్ధమన్నా!
హరీంద్రుడంతటివాడు
అతివనింటిలో విడచి
డేరాలలో యేడ్చిరన్నా
గుడారాలలో కూలెనన్నా!
ఏనాడు..."

"బాగుబాగు, అయితేస్వామీ, అర్థాంతరంగా సంక్రమించిన యీ జీవిత యాతనకు తరణోపాయం ఉందంటారా?"

"లేదు నాయనా, లేదు - నా దృష్టి కందినంతవరకు భవిష్యత్తు అగమ్యంగానే వున్నది, తరువాత భగవదిచ్ఛ."

"మిత్రమా! ఈరాత్రి మనకు శివరాత్రేనంటావా? హా! హతోస్మి! అంతిదియింతాయింది. ఇంతిది మరెంతౌతుంది స్వామీ!"

"ఎంతైనా కావచ్చునోయ్! అడిగినచోటనల్లా సర్వసౌఖ్యాలూ వొనగూడి రావాలంటె యెలాగోయ్? 'ఒకచో నేలను పవ్వళించు నొకచో నొప్పారు పూసెజ్జపై' — కార్యసాధకుడు కష్టసుఖాలు లెక్కకు రానీయడు నాయనా!"

"త్యాగం చెయ్యాలంటారుగదా, యీ యాగానికి ఫలితమున్నదా స్వామీ?"

"నీ తలకాయున్నది—నా కసలే మలేరియా వెన్నున జీర్ణించింది. దానిబారినుండి

"ఇంటావిడపైనా, ఆవకాయపైనా బెంగపుడితే మేఘసందేశం పంపుకో."

యెలా తప్పుకోవడమా? అనుకుంటుంటే, పొద్దున్న హెల్త్ఆఫీసరు వచ్చి కలరా ఇంజక్షన్ పొడిచివెళ్ళాడు. అబ్బా... రెక్క లేవడం లేదు, ఒళ్లంతా పులకరించింది ఏం జెయ్యమంటావ్?"

"ఇంత మాత్రానికే దిగులుపడి చచ్చేవాడికి దేశభక్తి అంటే ఏమిటో తెలియదంటాను. ఎందరెందరు ఎన్ని త్యాగాలు చేస్తే మనమీనాడు యీ డేరాలో కూర్చోగలిగామంటావ్?"

"ఇంత తొందరలో యీరాష్ట్రం వస్తుందని తెలిస్తే పెళ్ళైనా మానుకొనే వాడినురా! ఇప్పుడు త్యాగం చెయ్యమంటే అది నావల్ల కాదురా భాయీ!—గొంతెత్తి ఆకాశం అవులించేలా అరుస్తాను.

"ప్రేయసీ, ప్రేయసీ,
ప్రియుడనే ప్రేయసీ,
వేయికన్నులుదాల్చి
వెదకుచున్నానే!"

"మనవాడిపని రసకందాయపు పట్టులోనే పడింది. నేనుమాత్రం యెందుకూరుకోవాలి?"

"ఓజాబిలీ, ఓవెన్నెల!
ఓమలయమారుతమా!
ప్రియురాలికి విరహాగ్నిని
పెంపుచేయుమా! -
ఎంతఘాటు ప్రేమయో..."

"ఇన్నాళ్ళూ హాస్యానికీ, తమలపాకులకూ ఉన్న ఘాటు ప్రేమకు కూడా యెక్కించి మన ప్రాణాలు నిలువునా తోడేశారురా బ్రదర్."



"ఈ పట్నంలో కాలం గడవని వారి కాలక్షేపంకోసం హంద్రీనది అవతలిగట్టున."

"సోదరులారా! అచ్ఛమైన ఆంధ్ర రాష్ట్రంలో బ్రదర్ అనే పదానికి బటా చోర్ అని అర్థం చెప్పాలంటాను."

"నీ సాహిత్యాభిమానం మండినట్టే వుంది."

"ఎవడురా నా సాహిత్యాన్ని దూషించే ధూర్తుడు?"

"చిత్తం! చిత్తం, భావకవిగారిక్కడ చాటుగా నక్కివున్నా రనుకోలేదు. వెలుగులోకి రండిసార్!"

"ఆకాశం అంబరమైతే
అవకాశం అందరికొకటే
పాయసమ్ము పట్టుకరావోయ్
వాయసాలు వచ్చేస్తాయోయ్"

"వీడికి నిజంగానే మతి పోయింది. రేపు పొద్దున్న గవర్నరుగారు సతీసమేతంగా విచ్చేసినప్పుడు మనవాడిని ముందు పెట్టుకొని గుడారాల సుహ్వైరం వెల్లడించుదామంటారా స్వామీ?"

"శివోహం"

"జై! పరమేశ్వరీ లైన్‌సర్కస్‌కీ జై! అయ్యా సమస్తమైనవారికీ తెలియజేసేదేమనగా—ఇక్కడ, యీ పట్నంలో, కాలం గడవక, నిద్రపట్టక, అర్ధరాత్రులు మేల్కొని ఉండేవారందరికీ, వినోదంకోసం విలాసంకోసం హంద్రీనదికి అవలిగట్టున ఎగ్జిబిషన్, ఏర్పాటు చేయపడైన దోహోయ్!"

"ఇదేదో మన ప్రాణానికి అమృతం వర్షిస్తున్నట్టుంది. వెడదాంరా భాయీ?"

"బాగు, బాగు - ఇదొక యెత్తోయ్, దొంగ వెధవలు. మనమంతా అక్కడకు చేరుకోగానే మూక ఉమ్మడిగావచ్చి మన గుడారాలు దోచుకోడానికి పన్నిన పన్నాగమిదంతా—"

"ఇక్కడ దొంగతనాలంటూ వేమోయ్, పరువు తక్కువ-మన కేసరి గర్జారావం వినలేదేమో ..దొంగవెధవలు."

"అదంతా మనకే సరి - ఇక్కడ దొంగతనం మంచి పకడబందుగా జరుగుతుందని విన్నాము - ఒకడు ఇంట్లో దోచుకుంటూంటే నాల్గువైపులా నలుగురూ పహరాలు కాస్తుంటారట, రోకళ్లతోను, పచ్చడి బండలతోను—"

"శివోహం, శివోహం—"

"ఆగండాగండి! మనమీద కేదో దాడి వస్తున్నట్టుంది. అందరం కలసి యెదుర్కోవాలి. ఇన్‌క్విలాబ్ జిందాబాద్"

"శివోహం! శిష్యులారా. వినుటే గదబిడ?"

"స్వామీ, మీ కింకా తెలియ నేలేదా? అవిగో చూడండి! ఈ పట్టణంలో వున్న గాడిదలన్నీ కలిసి కట్టుగా మనమీదకు దాడి వెడలుతున్నయ్, ఎదుర్కోవాలి!"

"అందరం వొక్కపెట్టున ఎదురువెళ్లి ఓండ్ర పెట్టాలి!"

"లేచిక పుల్లలూ పిట్టచితకులూ పోగుచెయ్యండి! మరేమున్నా యోయ్? బ్రహ్మచారిగాళ్లకు పచ్చడి బండలన్నా లేవు"

*   *   *

"వాటిని తిప్పికొట్టేసరికి ప్రపంచ సంగ్రామ మంతయింది!"

"ఒరే భాయీ! నిజం చెప్పమంటావా? అబద్ధం చెప్పమంటావా?"

"ఏదో వొకటి తొందరగా అఘోరించవోయ్!"

"ఈ దురాక్రమణను అవియెన్నడూ సహించవు! ఈ బంగరుభూముల్లో మనం కులుకుతూ కాపరాలు వెలగబెట్టాలంటే, అవి మరొకచోటుకు వలసపోతయ్యా? ఈ వూరు వాటిది మాత్రం కాదురా!"

"చంపావ్ పో! ఈ మాట బిగ్గరగా అంటే మనకు పుట్టగతులుండవ్. అదుగో ఆ కనుపించేది సెక్రటరీగారి బంగళా - తెలుసునా?"

"అందుకనే - యీ సైన్యాన్ని అటు మళ్లించాం."

"ఇదుగిదిగో ఇటుచూడు! నా మెడమీద ఏదో పాకుతున్నట్టున్నది."

"ఓహో-ఇంకేమున్నది? మనపై ప్రకృతి ప్రయోగించిన అగ్నిమండలం - (పురుగు)- ఏం వొళ్ళంతా మంటలు పెట్టడం లేదు కదా! ఒరే బ్రదర్, రేపట్నించి మన మొక పని చేస్తూ వుండాలి, వినుటంటావా? ఒక అర్గనుడుకు చింతపండు పులుసు కలిపి అట్టె పెట్టుకోవాలి!"

"ఇదేమిటోయ్ కొత్తపద్ధతి మొదలు పెట్టావ్?"

"నీకు తెలీదులే, వర్షాలు అధికంగాపడిన దగ్గిర్నుంచీ యిలాటి మందలు మందలుగా మనమీదకు దాడి జరుపుతూ వుంటయ్, అప్పుడీ పులుసు పట్టిస్తే - ఇక చూసుకో, చచ్చి స్వర్గాన వున్న తెలుగు పెద్దలంతా ఒక్క దెబ్బలో కనబడతారనుకో..."


"మనంకూడా వాళ్ళలో చేరాలంటావా?"

"చేరగానే సరికాదు, మనం చేరటం, యీ రాజధాని మారటం ఒక ముహూర్తానే జరుగుతయ్, నామటుకు నేనిలా గానం చేసుకుంటాను—

"ఏను మరణించుచున్నాను
ఇటు నశించు
నాకొఱకు చెమ్మగిలు నయనమ్ము
లేదు



"ఈ యాతనా ప్రపంచాన్నుంచి బయటపడాలంటే మనల్ని బ్రతికించే సంజీవికొండలు రెండు ప్రభుత్వానికి అండగా వున్నయ్!"



"ప్రకృతి ప్రయోగించిన అగ్ని మండలం."

# ★ గుడారాల్లో గూనిబతుకు ★

"నా మరణశయ్యాపరచుకొన్నాను
నేనె
నేనె నాకు వీడ్కోలుపు
విన్పించినాను.
ఇదియె నాచితి..."

"ఆగుమాగుము ధూర్తుడా! పెండ్లిపందిరిలో తద్దినం మంత్రాలు మొదలు పెట్టావేమిరా?"

"లేక చావమంటావురా భాయీ? వాడింకా భూమిని పట్టుకు దేవుళ్ళాడుతున్నాడు, నేను స్పెషల్ ట్రైనులో స్వర్గపురానికి చేరుకొన్నాను.

"దిగి రాను దిగి రాను
దివినుండి భువికి
నాయిచ్ఛయేగాక
నాకేటి వెఱపు?"

"స్వర్గమంటే మరెక్కడో వున్నదని భ్రాంతి పడుతున్నాడు మన సోదరుడు. మనం ఏనాడు మద్రాసులో స్పెషల్ రైలు ఎక్కామో...ఆనాడే స్వర్గపురానికి మన ప్రయాణం ప్రారంభమైనదన్న మాట! 'జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ!'"

"ప్రస్తుతం మనవాడి స్వర్గప్రయాణాన్ని తెలియజేస్తూ శ్రీమతి కొక టెలిగ్రాం యివ్వటం మంచిదేమో..."

"అంతకంటె ఆతురసన్యాసం పుచ్చుకొని ప్రపంచంతో సంబంధం లేక ఏమూలనైనా పడిపోవటం మంచిదేమో?"

"వెరీగుడ్! ఇంత మంచి ఆలోచన తట్టినందుకు నిన్ను వేయివిధాల అభినందిస్తున్నాను. సన్యాసాన్ని గూర్చిన ప్రాస్పెక్టస్ కావాలి అంటే, స్వామీ సీతారాం దగ్గిర్నుంచి ఇప్పుడే తెప్పించుతాను"

"అంతకంటె పొట్టి శ్రీరాములుగారికొక ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం కొట్టడం అవసరమంటాను. ఏమనంటారా? 'కడుపులో నీళ్లు కదలకుండా ఏ సీమలోనో బ్రతికే మనుష్యుల్ని - రాష్ట్రం సాధించి యిక్కడికెందుకు తరలింపజేశారూ?' అని"

"ఒరే బ్రదర్! ఒక్క విషయం ఋచ్ఛితంగా చెబితే నీనోరు కట్టడుతుందేమో..."

"ఏడిశావులే - నోరు కట్టెయ్యడమంటే గుడారం కట్టినంత తేలిక అనుకున్నావా?"

"విను, విను: మనకసలు చావనేదే ఉండదు. ఒక వేళ యీ యాతనా ప్రపంచాన్నుంచి బయటపడాలని అంతపని చేసినా, మనల్ని బ్రతికించే సంజీవికొండలు రెండు ప్రభుత్వాని కండగా నిలబడివున్నయ్!"

"ఇంత చేటుగా వాగుతున్నందుకు మన వాడి గొంతులో గుక్కెడు తులసినీళ్లు పొయ్యండిరా!"

"బాగు, బాగు! ఆమాటను మనవాడు సాభిప్రాయంగానే వదిలాడంటాను. మామూలు మంచినీళ్లు అర్థమైనచోట్లా త్రాగుతుంటే కలరామతల్లి కౌగలించుకుంటూందని, అందులో తులసిదళాలు నానేస్తున్నారు - క్రిమి సంహారంకోసం!"

"ఎవడికివాడు క్రిములు, కీటకాలను చంపుకోవడమేనా? ప్రాణం కడట్టియేడ్చే పాపాయికి జోలపాడడం వున్నదా?"

"అదేదో నువ్వే మొదలుపెట్టు! మేమంతా వంతపాడుతాము."

"హు...ళ-ళ-ళ-హోయీ! -
ఏడవకు ఏడవకు
మాచిట్టి పాపాయి!
ఏడిస్తె నిన్నెవ్వ
రెత్తుకొంటారూ?
మద్రాసు గిద్రాసు
మరి వదలిపోయింది
తుంగభద్రమ్మ నీ
తొట్టిగట్టిందీ...హోయీ"

"అనగనగా ఆంధ్రసీమా
అందమైనా కందనోలూ
అమరెనోయీ!"

"ఏడ్చావంటే తాతయ్యను పిలుస్తానమ్మాయ్ - నిన్న కాక మొన్న పుట్టి ఇంతగడుసుతనమాబుర్రీ! అసలు నీకోరి కేమిటో చెప్పు!"

"దానికి కోరికలు చాలా వున్నయ్ రా తమ్ముడూ! పక్క కింద పలుగురాళ్ళాయె, సుఖనిద్ర యెలా పడుతుందీ?"

"దానికి పూర్వజన్మస్మృతి పూరాగా వున్నది. ఒకప్పుడు మహోన్నత సామ్రాజ్య వైభవంలో ఆకాశమంటి, ఇప్పుడు, ఇక్కడ - గులకరాళ్ల గలగలలు వింటూ గుడారంలో గూని బ్రతుకు బ్రతకమంటే అదెలా వొప్పుకుంటుందోయ్?"

"చీమలు పెట్టిన పుట్టల్లో పాములు దూరగలవు గానీ కేసరు లెలాయివడగలవోయ్?"

"చీమల పేరు చెప్పుకొని బ్రతికే హక్కు మన కసలు లేదంటాను. మనకంటె అవి యెప్పుడూ, ఒక అడుగుముందు వుంటయ్. అనువైనచోట, ఆహారం దొరికేచోట ఆశ్రయం వెతుక్కుంటయ్. గూని బ్రతుకంటే సుతరాముగిట్టదు, రాజకీయాల పేరుతో బ్రతికే వాజమ్మలు వాట్లలో తక్కువ - తలకొక పెత్తనం అంతకంటే సున్న. నిజమేనంటారా స్వామీ?"

"శివోహం"

"మనది పురోగమనమా తిరోగమనమంటారా గురూ?"

"త్రిశంకు గమనంలా తోస్తుందోయ్! అంతా వట్టి విశ్వామిత్ర సృష్టి"

"పిడివాదం పెట్టినభిక్ష
నడినెత్తిన మోపినకక్ష
ఏదీ నీవాదన శిక్ష?
ఏదీ నీజాతికి రక్ష - -"

"కీలు గుఱ్ఱముమీద
బాలీసువేసుకొని
ప్రాణాలు లేనట్టి
భగవంతుడొచ్చాడు
మానావమానాలు
దానమివ్వండిరా!
గానా బజానా
సాగించ రండిరా!!"

"కొక్కొరొ - కో -"

"తెల్లవారెను కోడికూసెను
పిల్లలందరు గొల్లునేడ్చిరి
పులుగులకు పాటలను నేర్పే
తెలుగు వీరుడ మేలుకో -"

"ఎడారిజీవిత మెదురైనదిలే
గుడారమేయిక గతియైనదిలే"*

## గర్భ నిరోధిని

స్త్రీలకు యిటు మీదట గర్భం రాకుండా లోపల్కి వాడుటకు అతి నమ్మకమైన 48 సం॥ల ప్రఖ్యాతికల మందు. బహిష్టు రోజులలో మందు వాడవలెను. 1 సీసా రు. 10/- వి. పి. 1-4-0.
కావలసినవారు రు. 1/4 ముందుగా పంపేది.
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్స్, హైద్రాబాదు-దక్షన్

# శనిదేవత రథచక్రం



(పెద్ద కథ) మూలం: నికోలాయ్ వి. గొగోల్.

కొంతకాలం కిందట ఒక డిపార్టుమెంట్‌లో - ఏ డిపార్ట్‌మెంట్‌లోనని మీరు అడగగూడదు, నేను చెప్పగూడదు. ఈ డిపార్టుమెంట్లు, రెజిమెంట్లు, కోర్టులు, ప్రభుత్వశాఖలు ఇవన్నీ వున్నాయే, వీటిని యీ రోజుల్లో ఏ మన డానికి వీల్లేకుండా పోతోంది. ఏ ఉద్యోగిని పల్లెత్తుమాట అన్నా సరే, దేశమంతటినీ అవమానించినట్లు భావిస్తాడు. ఈమధ్యనే ఒక జిల్లాపోలీసు అధికారి పై అధికారులకు ఒక ఫిర్యాదు పంపిస్తూ, ప్రభుత్వశాఖలన్నీ భ్రష్టమైపోతున్నాయనీ, ఆఖరికి జార్ చక్రవర్తిగారు కూడా ప్రజల నోళ్ళలోపడి భ్రష్టులవుతున్నారనీ అన్నాడు. దీనికి ఋజువుగా ఆయన తన ఫిర్యాదుతోపాటు ఒక రొమాంటిక్ నవలకూడా జతచేసి పంపించాడు. ఆ నవలలో ప్రతి పది పేజీలకీ ఒకసారి చొప్పున జిల్లాపోలీసు అధికారి రప్పించబడ్డాడనీ, ఆ రప్పించబడ్డంలో కూడా సురాపానంతో వొళ్ళూ పయీ తెలియని స్థితిలో రప్పించబడ్డాడనీ అతగాడు ఫిర్యాదుచేశాడు. అందుచేత అనవసరంగా ఇటువంటి మనస్తాపాలెవరికీ కలగకుండా, ఇందాక నేను పేర్కొన్న డిపార్ట్‌మెంట్‌ని "ఒకానొక డిపార్ట్‌మెంట్" అని ఉదహరించడమే మంచిది. ఆ "ఒకానొక డిపార్ట్‌మెంట్‌లో ఒకానొక ఉద్యోగి వుండేవాడు. ఆట్టే చెప్పుకో దగినంత మనిషేమీ కాదు; పొట్టిగా వుంటాడు; వొంటినిండా స్ఫోటకం మచ్చలు, ఎర్రటిజుట్టూ, బట్టతలా, ముడతలు పడిన దవడలు, కందగడ్డలాగ జేవురించిన వొళ్లు, ఇత్యాది విలక్షణాలు కలిగిన మనిషి. అతనికిలాంటి ఆకారం కలగడానికి సెంట్ పీటర్స్ బర్గ్ వాతావరణమే కారణం. ఇక అతని ఉద్యోగం - (మన రష్యన్లకి ఉద్యోగం సంగతి చెబితే గాని ఆమనిషి చప్పున అర్థంకాదు) అతడు ఆ డిపార్ట్‌మెంట్‌లో గుమాస్తాగిరీ వెలిగిస్తున్నాడు. నోరులేనివాళ్లని పట్టుకుని విమర్శించడం అనూచానంగా వచ్చే సత్సంప్రదాయం గనక కొందరు రచయితలు ప్రత్యేకించి యీ పదవిని పట్టుకుని ఏడిపిస్తూ వ్రాయడం అందరూ ఎరిగినదే.

> ## నికొలాయ్ గొగోల్
>
> 1809 నుండి 1852 వరకూ జీవించిన రష్యన్ రచయిత. నవలలు, కథలు, నాటకాలు వ్రాశాడు. రష్యన్ సారస్వతంలో వాస్తవికతను ప్రారంభించిన మూలపురుషుల్లో ఒకడు. ఆనాటి రష్యన్ నిరంకుశత్వం గొగోల్ రచనలతో గగ్గోలు పడింది. ప్రస్తుత అనువాదానికి అతని "దిక్లోక్" ('కోటు') అనే కథ ఆధారం. "మనమంతా గొగోల్ కోటు లోంచి వచ్చిన వాళ్లమే" అని ఒక రష్యన్ రచయిత చమత్కరించాడు.


ఆ గుమాస్తా యింటిపేరు బాష్‌మాచ్‌కిన్. ఈ పేరు బహుశా బాష్‌మాక్ (బూట్లు) అనే మాటనుంచి వచ్చివుంటుంది; ఎప్పుడు, ఏ కాలంలో, ఏవిధంగా వచ్చిందో మటుకు చెప్పలేను. మనకున్న చారిత్రికాధారమల్లా, అతని తండ్రీ, తాత, ముత్తాత, అసలు బాష్‌మాచ్‌కిన్ వంశస్థులందరూ నిత్యమూ బూట్లు తొడుక్కునేవాళ్ళు; వాటికి ఏడాదికి రెండుమూడుసార్లు అడుగు వూడిపోవడం, తిరిగి వేయించుకోవడం జరిగేది. అతని పేరు అకాకీ అకాకి యెవిచ్. పాఠకులకి యీ పేరు చిత్రంగాను, తెచ్చిపెట్టుకున్నట్టుగాను కనిపించవచ్చు. కాని

అనువాదం: నండూరి రామమోహనరావు

## ★ శనిదేవత రథచక్రం ★


అది విమాత్రమూ తెచ్చిపెట్టుకున్న పేరు కాదనినీ, మరో పేరు పెట్టడానికి వీల్లేని అసాధారణ పరిస్థితులు ఏర్పడడంవల్లనే ఆ పేరు పెట్టవలసి వచ్చిందనీ నేను నిర్ధారణగా చెప్పగలను.

ఆ అసాధారణ పరిస్థితులివి: నాకు జ్ఞాపకమున్నంతవరకూ, అకాకీ అకాకియెవిచ్ మహాశయుడు మార్చి 28 వ తేదీ సాయంత్రం పుట్టాడు. అతని తల్లి ఒకానొక ప్రభుత్వోద్యోగి భార్య; మంచిమనిషి. తన కుమారుని నామకరణ మహోత్సవానికి అన్ని యేర్పాట్లూ చేసింది. ఆ సందర్భానికి చుట్టాలు పలువురు హాజరయ్యారు. చుట్టాలు ఎన్ని పేర్లు


మీరు డాల్డా వనస్పతితో వండారంటే ఏ విందైనను తప్పకుండ వైభవముగానుండును. అన్ని విధములైన ఆహారములకు అది దివ్యమైన వంటపదార్థము. అది గాలికూడ చొరవకుండ సీలుచేయబడిన టిన్నులో క్రొత్తగాను, శుద్ధముగాను, ఆరోగ్యకరముగాను ఉండును. కాబట్టి పెండ్లి ఏర్పాటుచేయునపుడు డాల్డా వనస్పతి తప్పకుండ అవసరము. దానివలన ఖర్చు మిక్కిలి తక్కువకూడ.

పెండ్లి విందును ఏలాగు ఏర్పాటుచేయుట?
ఉచిత సలహాకు ఈ వేళే ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్ట్ బాక్స్ నంబరు 353, బొంబాయి 1




# డాల్డా
## వనస్పతి

HVM. 193-X52 TL